

# శిలలో సెలయేరు

విహారి

రాఘవులొకసారి కుంపట్లో బొగ్గుల్ని కుళ్ళగించి, సట్కారుతో రెండు కొత్త బొగ్గుల్ని తీసి కుంపట్లో వేశాడు. బల్లపై పెట్టిన పాలగిన్నెను తిరిగి కుంపటిపైకి ఎక్కించాడు. ప్రక్కనున్న పాతగుడ్డతో చేతుల్నొకసారి తుడుచుకుని రోడ్డుమీదకొచ్చి ఆకాశంలోకి చూశాడు.

ఆకాశమంతా నల్లగా మబ్బుపట్టి వుంది. ఉండుండి ఒక చలి నిగారి తెమ్మెర అతని టీ దుకాణంమీదిగా వీరమ్మ దుకాణంవేపు వెళ్తోంది.

రాఘవులు వీరమ్మ దుకాణంవేపు చూడకూడదనుకుంటూనే చూశాడు. వీరమ్మది కూడా టీ దుకాణమే. అయితే వీరమ్మ అతనిలా ఖాళీగా లేదిప్పుడు. నిట్టాడి పాకలో అటూ, ఇటూ వేసిన కొయ్య బెంచీలపై కూర్చున్న 'కష్టమర్ల'కి టీ కలిపివ్వటంలోనో, వాళ్ళదగ్గర్నుంచి డబ్బులు తీసుకోడంలోనో, పెద్ద డబ్బాలోని పంచదారను బల్లపైనుండే చిన్న గిన్నెలోకి మార్చుకోడంలోనో 'బిజీ'గా వున్నట్టు కనిపిస్తోంది. 'కన్పించడమేమిటి, బిజీగానే వుంది' అనుకున్నాడు రాఘవులు. తను వీరమ్మ దుకాణంవేపు చూడటం వీరమ్మ ఎక్కడ చూస్తుందోనని భయంతో చూపుల్ని మరల్చుకుని 'వర్షమొచ్చేట్టుందే' అనుకుంటున్నట్టు పెద్దగానే అనేసి లోపలికొచ్చాడు.

లోపలికొచ్చాడనేగాని ఏంచేయడానికీ తోచలేదతనికి.

ఇంతలో రంగడక్కడకొచ్చాడు. చింపిరి తల, జారిపోతున్న నిక్కరు, నల్లగా నిగనిగలాడే చొక్కాలేని శరీరం, ఇదీ వాడిరూపం. ఎంగిలి టీ గ్లాసుల్ని కడగడం, పరోటా తిన్న ఆకుల్ని చెత్త కుప్పపైకి చేరవేయడం—ఇదీ వాడిపని ఆ టీ దుకాణంలో.

'నాకో పావలా ఇవ్వాలి' తలగోక్కుంటూ అడిగాడు వాడు.

రాఘవులు గతుక్కుమన్నాడు. రంగడు తన కివ్వవలసిన పావలానే అడిగినా రాఘవులు

# శిలలో సెలయేరు

లేశమాత్రం చిరాకు ముంచుకొచ్చింది:

'పావలాలు ఎక్కడ్నుంచి తెమ్మంటావురా! పొద్దుట్నించీ ఎన్నివందల యాపారం సేశాననుకుంటున్నావేం? సరుకంతా పూరికే పోతోందే అని నేనన్నుంటే...పావలా గావాలంట, పావలా...'

రాఘవులు మాటాడటం ఆపి చూసే వరికి రంగడక్కడలేడు. దొడ్డివాకిలిగుండా కాలువపైకి వెళ్ళి చేపలకోసం గాలం కర్రను విసుర్తున్నాడు వొడ్డుమీదుండి. దుకాణంలో కస్టమర్లు లేనప్పుడు రంగడి హాబీ అది.

రాఘవులు నిట్టూరుస్తూ సొరుగులాగి 'గల్లాపెట్టె'లా ఉపయోగపడుతున్న గ్లాసులోకి చూశాడు. అర్ధరూపాయి చిల్లర కంటే వుండదందులో. నిరాశతో గ్లాసుని మళ్ళీ లోపలపెట్టేడు.

'ఇంత మందకొడిగా తయారైందేంటి యాపారం? ఇట్టాగైతే రోజు గడిచేదెట్టా. వెలదిరిగేవరికి నిట్టాడికి అద్దెగట్టేదెట్టా? ఇవాళన్నా నాలుగు డబ్బులొస్తే ఇంటి కాడికి నూదిమందు వేయిద్దామనుకుంటిని. వారం రోజుల్నుంచీ కడుపునొప్పితో తన్నుకులాడుతోంది పాపం. ఏన్నిమందులువాడినా గుణం కనపట్టంలేదు. పోయిన్నెల్లో పంచాయతీ గుమాస్తా నరహరి భార్య కూడా ఇట్టాగే కడుపులో నొప్పి, నొప్పి అంటూనే కడతేరిపోయిందిట! మాయదారి రోగం. అదొచ్చిన ఇరవైనాలుగ్గంటల్లో ఆపరేసను సేయిస్తే సేయించినట్టు, లేకపోతే ఖాళీ. అపెండిసైటీస్ అంటారుట దాన్ని. కొంపదీసి తన రత్తాలుకూడా అలాగే...

ఛీ..ఛీ...యదవాలోచన్లు మనిషి చేతినిండా పనిలేకపోతే ఇంతే; పురుగు తొల్చినట్టు మనసును తొలుస్తాయి: ఖర్మ కాకపోతే... ఒక్కడైనా ఇటొస్తాడేమో సూడు. కాలవమీది కళాసులొచ్చినా ఈరమ్మ దుకాణంలోకే జొరబడుతున్నారు. బియ్యంమిల్లువోళ్ళు టీళ్ళకి అడకే ఎల్తున్నారు; ఆఖరుకు ఇటునుంచి వచ్చే డేడ్యూటీ కానిస్టేబులుకూడా తన కొట్టువేపు కన్నెత్తి కూడా సూడకుండా ఈరమ్మ పాకలోకే ఎల్తాడు...

రాఘవులు ఆలోచన్లను చెదరగొడుతూ, అతని టీ దుకాణాని కెదురుగా— రోడ్డుకి ఆవలివైపున లారీ ఒకటి ఆగింది. ఇటు వేపు డోరు తెరచుకుని డ్రైవరు; అటు వైపు డోరు తెరచుకుని కేబిన్‌లోని మరిద్దరు వ్యక్తులు దిగారు. వాళ్ళు ముగ్గురూ ఇటువేపే నడుస్తున్నట్లు తోచింది రాఘవులికి. 'ఫరవాలేదు. మూడు టీల బేరం తగిలింది. వాళ్ళొచ్చేవరికి రెడీ చేసి పెట్టి ఆలస్యంలేకుండా ఇచ్చేయొచ్చు. ఆలస్యంచేస్తే కస్టమర్లు రారు' అనుకుని టీ కలిపే ప్రయత్నంలో నిమగ్నమవబోయిన రాఘవులు ఒక క్షణం ఆగిపోయాడు. వాళ్ళుముగ్గురూ ఏదోమాట్లాడుకుంటూ లారీవెనక టైర్లలో గాలివుందో చూసుకుని ఇటు నడిచినట్టే నడిచి, చివరికి వీరమ్మ దుకాణంలోకి వెళ్ళారు.


తప్పనిసరిగా ఊపిరిపీల్చినట్లు నిరాశనూ అలవాటుచేసుకున్న రాఘవులి తలలో నటేశం మెదిలాడు. నటేశం కూడా లారీ డ్రైవరే. అతను రాఘవులి కస్టమరు, ఎన్నోసంవత్సరాలుగా అవసరమున్నా లేకపోయినా— ఆ రోడ్డంట వెళ్తున్నప్పుడు ఆ సెంటర్లో ఆగి రాఘవులిచేతి స్పెషల్ టీ తాక్కుండా వెళ్ళడతను.

వీరమ్మ ఆవూరు రాకముందు ఎక్కడుండేదో, ఏంచేసేదో రాఘవులికి తెలీదు. తెలుసుకోవాలనే ఉత్సుకతకూడా లేదతనిలో కాని నటేశం చెప్పాడు, వీరమ్మ సంగతి. ఆవిడది అనంతపురందగ్గర ఏదో వూరుట. పెళ్ళయి కాపురం చేసుకునే వీరమ్మ మనసులో పురుగు ప్రవేశించింది. పూలమొక్కలమ్ముకునే ఒక వ్యాపారితో అక్రమసంబంధం పెట్టుకుని విజయవాడ లేచివచ్చింది. ఆవిడ ముగ్గురు బిడ్డల తల్లికావడానికి కారణమైన ఆ వ్యాపారి హఠాత్తుగా అంతర్ధానమైనాడు. అతన్ని వెతుక్కుంటూ ఊరూరా తిరిగిన వీరమ్మ అలసిపోయి ఇక్కడ టీ దుకాణం పెట్టి విశ్రాంతి తీసుకుంటోందిట.

'విశ్రాంతిగాదు నటేశం. నా ఉసురు పోసుకుంటోంది. లేకపోతే ఏమిటి చెప్పు. అదక్కడ పొయ్యిలిగించింది నాకు రాబడి తగ్గిపోయింది. పిల్లలుగలది. ఆడకూతురు ఏవి పత్తాయిస్తున్నాదుగాని...' రాఘవులు ఆపైన మాట్లాడలేదు.

నటేశం నవ్వి......'ఏం జేత్తావేంటి?' అన్నాడు.

రాఘవులు నటేశం మాటల్ని విననట్టే కూచున్నాడు. నటేశమే తిరిగి అన్నాడు.



'నికేమైనా ఆలోచనుంటె చెప్పు. నేను పోయొస్తా్గా!' అంటూ వెళ్లిపోయాడు నటేశం.

రాఘవులి గుండె జల్లుమంది. వ్యాపారం పడిపోతున్నదన్న కసికొద్దీ అలా అన్నాడే గాని తనకు వీరమ్మ నేదో చేయాలనే తలంపే లేదు. నటేశం అన్నట్టుగా వీరమ్మను దారికడ్డం తీసేస్తే మటుకు అక్కడికి మరో పోటీదారు రాడని గ్యారంటీ ఏమిటి? 'మరి ఈ నటేశం ఇట్టా మాట్లాడిం దెందుకో! అతనికి ఈ వీరమ్మమీద కోప మెందుకు!' అని ఆలోచించాడు చాలారోజులు రాఘవులు. 'ఒకేళ నటేశం ఇసిరినగాలానికి ఈరమ్మ సిక్కుకోలేదేమో' తను అలా అనుకోడం పాపంగా తోచింది రాఘవులికి అసలు సంగతేమిటో నటేశాన్నే అడుగుదా మనుకున్నాడుగాని 'ఛ మనకెందుకులే' అ వూరుకున్నాడు.

...తం గుర్తొచ్చిన రాఘవులు నిట్టూర్చాడు...

'ఇరవైపైసలన్నా ఈయండి' (బతిమి) లాడుతున్నట్టుగా అన్నాడు రంగడు. రాఘవులు వాడివేపు చూశాడు. వాడెట్టా చూస్తున్నాడు, రాఘవులి మొహంలోకి చూసే ధైర్యం లేనట్టుగా. పావలానుంచి ఇరవైపైసలకి దిగాడంటే, ఈ లోపల ఐదుపైసల విలువగల చేపల్ని పట్టేడనే సంగతి రాఘవులికి తెలియందికాదు.

'నువ్వే నయంరా, కాస్త కూస్త సంపాదించావ్. ఈపూట నాకామాత్రం బోణీ కూడా కాలేదు' అనుకున్న రాఘవులు పైకిమాత్రం 'ఛ...పో.. యదవ...' అని కసురుకున్నాడు. రంగడు గొణుక్కుంటూ వెళ్ళిపోయాడు.

ఆకాశంలో నల్లమబ్బులు ఢీకొన్నాయి ...బోలు పెళ్ళున వురిమింది. వీరమ్మ దుకాణంలో కస్టమర్లు ఎవరో పెద్దగా నవ్వేరు. ఉండుండి వీరమ్మ కంచు కంఠం కూడా శృతి కలుపుతోంది ఆ నవ్వులతో.


ఇంటిదగ్గర రత్తాలు గుర్తుకొచ్చింది రాఘవులికి. 'ఉరుములంటే బయం దానికి. పైగా ఇప్పుడు సుస్తీగా కూడా వుంది. సూదిమందుకి సరిపడే డబ్బులు విలాగూ వచ్చేలా లేదీపూట. కనీసం ఆరకు, బిళ్ళలు కొంటానికైనా వస్తయ్యో, రావో' అనుకుంటూ నాలుగువేపులా రోడ్లన్నీ గాలిస్తున్నాడు చూపుల్తోనే—ఒక్క బేరమైనా


# మైక్రోఫైన్డ్ ఆస్ప్రో

## త్వరగా కరుగుతుంది, త్వరగా ఇముడుతుంది

కనుకనే మామూలు బిళ్ళల కన్నా

## రెట్టింపు త్వరగా పనిచేసి నొప్పిని తొలగిస్తుంది.






మామూలు బిళ్ళల వలెగాక, ఆస్ప్రో అతి సూక్ష్మమైన అణువులు త్వరగా ఇముడుతాయి; నొప్పిని కలిగించే చోటుకు శీఘ్రగతిని చేరి సత్వర నివారణ కలిగిస్తాయి.

మైక్రోఫైన్డ్ ఆస్ప్రోను: తలనొప్పి • ఒళ్ళు నొప్పి • జలుబు • ఫ్లూ • కీళ్ళ నొప్పులు • గొంతు నొప్పి • పంటి నొప్పులకు వాడండి

మోతాదు: పెద్దవారికి: రెండు బిళ్ళలు, అవసరమైతే మళ్ళీ వేసుకోండి. పిల్లలకు: ఒక బిళ్ళ లేక మీ డాక్టరు సలహా ప్రకారం వేసుకోవాలి.

## నొప్పిని అతి శీఘ్రంగా తొలగించడానికి ఆస్ప్రో మాత్రమే మైక్రోఫైన్డ్ చేయబడినది

నికోలస్ (N) తయారు

A.GA.77 Tk

తగలకపోతుందా అని?

రాఘవులి ప్రయత్నం వృధా పోలేదు. పడమటినుంచి వచ్చే రోడ్డుపైన ఓ ఇరవై యేళ్ళ కుర్రాడు నడిచొస్తున్నాడు. క్రమేపీ ఆ వ్యక్తి తన దుకాణంవేపే వస్తున్నట్లు నమ్మకం కలిగింది రాఘవులికి. అతనిలో అణగారుతున్న ఆశను పొగపూదే గొట్టంతో ఎవరో రగుల్కొలిపినట్లుయింది. కూర్చున్న వాడల్లా లేచి నిల్చుని, ఆశతోకూడిన చూపుల్తో అతనికి స్వాగతం పలికేడు.

ఆ వ్యక్తి దగ్గరకొస్తున్నాడు. వీరమ్మ దుకాణం వరకూ వచ్చాడు. వీరమ్మ దుకాణం దాటేడు. తన దుకాణంవేపే నడుస్తున్నాడు. ఇంతలో వీరమ్మ కంఠం ఖంగున వినిపించింది.

'రా బాబూ, రా. ఇట్రా. వేడేడి పరోటాలున్నై. కరకరలాడే పకోడీలున్నై. నిషా పుట్టించే గరమ్ వుంది రా...రా...'

ఆ వ్యక్తి ఆగిపోయాడు. తన ఎడమ భుజం మీదుగా తల త్రిప్పి వీరమ్మ దుకాణంవేపు చూశాడు. క్షణం తటపటాయించి, నాలుగడుగులు వెనక్కువేసి వీరమ్మ దుకాణంలోకి దూరబడ్డాడు.

రాఘవులు నిర్ఘాంతపోయాడు. వీరమ్మ గడసరితనం అతనికి మహాపరాధంలా తోచింది. టీ కలిపేముందు తెర్లే నీళ్ళలా అతనిలోని 'రగతం' కుత కుత లాడింది. పళ్ళు పట పట లాడాయి. దూరానెక్కడో పిడుగు పడ్డంత శబ్దమైంది.

అదే సమయంలో రంగడు మళ్ళీ వచ్చాడక్కడికి. కొంత ఏడుపు, కొంత భయం, కొంత ఉక్రోషం కలిసిన గొంతుతో అన్నాడు: 'సన్న కూడా ఏమీ ఇయ్యలేదు. ఇవాళ పదిహేను పైసలన్నా ఇవ్వాలి. 'దెబ్బతో తా' అఖరు రోజియ్యాల.'

రాఘవులు జెయ్యమని లేచాడు: 'గాడిద కొడకా, నీకు డబ్బులు కావాలంట్రా' అంటూ వాడ్ని కొట్టబోతే, వాడు పరుగెత్తిపోయి పరారైనాడు.

రాఘవులికి దెయ్యం పూనినట్టయింది. ఆవేశంతో ఊగిపోతున్నాడు. ఒక్కచోటా కాలు నిలవడంలేదు. అతని ముఖం కూడా ఆకాశంలోని మేఘాల్లా నల్లబడింది ఏ క్షణంలోనైనా వర్షం పడేట్టుగా వుంది




వీరమ్మ దుకాణంలోనుంచి పెద్దగా కేరింతలు, నవ్వులు...రాఘవులు అటువేపుగా చూసుకపోయాడు.

'ఈరమ్మా, ఈరమ్మా...నీకిదేం బాగా లేదు.'

'ఏంది బుల్లోడా ?' వీరమ్మ రాఘవుల్నెప్పుడూ అలాగే పిలుస్తుంది. వీరమ్మ ముందు రాఘవులు బుల్లోడులాగానే వుంటాడు.

'నా దుకాణంలోకొచ్చే కస్టమర్ని పని గట్టుకుని పిలవడం న్యాయమేనా ?'

'న్యాయమేంటి బుల్లోడా, ఇది యాపారం. నీకు తెల్దేంటి. గాలమెయ్యకుండా చాపచ్చి నీ వొళ్ళో పడుద్దా. అంతే ఒదీను.'

'నా దుకాణంలో కొచ్చేవోళ్ళని పిలవడానికి నీ కక్కర్లేదు. నీ దగ్గరకి వాడుగ్గా వొచ్చేవోళ్ళని పిల్చుకో అంతే గాని...'

వీరమ్మ ఫక్కున నవ్వింది. వీరమ్మ విరగబడి నవ్వింది. కొయ్య బెంచీలపై కూచున్న కస్టమర్లు కూడా నవ్వేరు. టీ తాగుతూ నవ్వడంచేత వాళ్ళకి పొలమారి వాళ్ళ నవ్వు దగ్గుగా మారింది.

'పిచ్చోళ్ళా వున్నావే. నా దగ్గరకొచ్చేవోళ్ళని నేనెం పిలవక్కర్లా. దానివాళ్ళనే పిలవాలి' అని మళ్ళీ నవ్వసాగింది వీరమ్మ.

రాఘవులికి వొళ్ళంతా జెర్రులు పాకినై. తన చేతగానితనం, కస్టమర్లు మూలుగు, 'నేను సాయపడ్తాగా' అన్న నటేశం మాటలు, రంగడు డబ్బు లడగడం, వీరమ్మ నవ్వు—ఇవన్నీ అతని బుర్ర చుట్టూ గిరికీలు కొడుతున్నాయి.

'అంతా నవ్వాకేరమ్మా. కాసుంచుకో. ముందు శానా బతుకుంది. పూలమొక్కలోళ్ళు పూలు బాయిస్తారు. మళ్ళీ. అప్పుడు నవ్వుదుగాని.'

'ఏయ్ ట్రా, ఏం కాశావ్, మళ్ళీ కుయ్' అంటూ బయటికొచ్చింది వీరమ్మ

'ఏం, కొడ్తావా?' ఉన్నమాటంటానికి నాకేం భయమంట..' బింకంగా అన్నాడేగాని రాఘవులికి గుండెల్లో బితుకు, బితుకు మంటోంది.

'కొడ్తావా, కొట్టి చూపిస్తావా నీజేబు లడ్డమెముంటదేమో చూస్తా' అంటూ చేతిలోవున్న జర్మన్ సిల్వర్ గిరిటలో రాఘ

వళ్ళి విడాపెడా కొట్టేసింది.

వాళ్ళిద్దరిమట్టూ జనం గుమికూడారు. వాళ్ళకది గొప్ప సీన్. ఒక ఆడది పండు మొగాణ్ణి నడిబజారుమీద నిలేసి కొట్టటమనేది సాధారణంగా అందరికీ అన్నివేళలా కనపడే దృశ్యంకాదు మరి. అక్కడ ఫొటో గ్రాఫర్లూ, విలేఖర్లూ లేరుగాని, వుంటే ఫ్లాష్‌లు జిగేలుమనేవే ...

వీరమ్మ పౌరుషాన్నీ తన అపౌరుషాన్నీ తిట్టుకుంటూ వీరమ్మ చేతిలోని గరిటెను లాగేసుకోవాలని, దెబ్బలుపడకుండా తన శరీరాన్ని కాపాడుకోవాలని విఫలప్రయత్నం చేశాడు రాఘవులు.

ఈ గందరగోళానికి ఎక్కణ్ణుంచోవచ్చిన రంగడు వెనకాలనుంచి అదాట్నున వీరమ్మ చేతిలోంచి గరిటను లాక్కుని వీరమ్మపై కలియబడ్డాడు. వీరమ్మ వాడి దెబ్బల్ని లెక్కచేయకుండానే రాఘవులి పైకి ఉరుకుతోంది.

ఇంతలో అక్కడ చేరినవాళ్ళలో కొందరు వీరమ్మను, కొందరు రాఘవుల్ని వారి వారి దుకాణాలవేపు లాక్కుపోయారు.

ఇక ఆగలేనన్నట్టు వర్షం కుండపోతలా కురవసాగింది.

* * *

ఇది జరిగి నెలరోజులుకా వచ్చింది. ఎప్పటికీ నాదే పైచేయి అన్నట్టుగా విధి అనుకోని మలుపుల్ని కాలగమనంలోకి విరజిమ్మింది. రత్తాలుకు కడుపులో నొప్పి వరికి వామ, వెక్కిళ్ళతోనే ఎగిరిపోయింది. ఇప్పుడు రంగడు అడక్కుండానే రాఘవులు వాడికి ప్రతిసాయంత్రం సావలా ఇస్తున్నాడు. రాఘవులికిప్పుడు చేతినిండా పని. క్షణం తీరికలేదు. అయినా అతని మనసుని ఆలోచనలు వీడిపెట్టలేదు. 'కడుపులో నొప్పితో చచ్చిందనుకున్నరత్తాలు బతకదమేమిటో! అక్కడే కలరావచ్చి, పెద్ద పెద్ద డాక్టర్లసేతి ఎన్నో మాదిమందు వేయించినా, నయంగాక ఈరమ్మ కన్ను మూయడమేమిటో!! ఎక్కడో ఎవరికో పుట్టిన ఈరమ్మ ముగ్గురు బిడ్డలకి తానే తల్లి, దండ్రీ అయి నిలవడమేమిటో!!! ఇదంతా ఎవరి లీల ?'

'హాయ్ రాగవులూ! ఒక లిస్తే టీ కడుపు... ఒకటికి ఒకటి కలిపితే ఒకటే అయిందంట ఎవరికో. నీయవ్వారంగూడా అట్టాగే వుంది. రెండు దుకాణాల్ని ఒకటి చేశావ్, బాగానే వుంది. కానీ ఆ బిడ్డల్ని తగిలించుకున్నావెందుకంట, తల్లి తగిలేయక?'

'అట్టాగనకు నటేశం! ఈరమ్మ మనకి ఉపకారం చేసిందని ఈరమ్మ బిడ్డలపై కత్తి కట్టనా. పాపం వాళ్ళని దక్కులేనోళ్ళని సేసిపోయిందా ఈరమ్మ తల్లి. వచ్చిన బిడ్డల్ని మాట్టాని కెళ్ళినాడు నన్ను కావిలించుకుని బావురుమన్నారీ కూనలు. కడుపు సెరువైపోనాది నటేశం! నాకు నాళ్ళేమి కాకపోవచ్చు కాని, వాళ్ళకిప్పుడు నేనే ఆధరువు. ఏనాటికైనా వాళ్ళని పెద్ద జేసి వాళ్ళమ్మ దుకాణాన్ని వాళ్ళ కప్పగించి నా బరువు దించుకుంటా. ఈ నా సేయత్నంలో నీవూ సాయపడాలి, బగమంతుడూ సాయపడ్తాడు. నాకానమ్మకముంది. ఇందలి దినో...నీకోసం స్పెషల్...'

నటేశం టీగ్లాసు అందుకుని రాఘవులి కళ్ళలోకి చూసేడు.

రాఘవులు కళ్ళు తృప్తితో మెరిసిపోతున్నాయి ... ●


# అఖిల భారత అంకెల పోటీ

537 బహుమతులు పంచబడును.

ఒక బహుమతికై మీ అదృష్టము వేచియున్నది.

ఎం:ట్రీ ఫీజు లేదు — ఇది ఒక బుద్ధిచాతుర్యపు పోటీ

| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |

ఒక మొదటి బహుమతి: రాక్ దూత్ మోటారు సైకిల్
ఒక రెండవ బహుమతి: కొత్త టెలివిజన్ సెట్ 135
మూడవ బహుమతులు: నేషనల్ ప్రిన్స్ ఆల్ వరల్డ్ (ట్రాన్సిస్టర్స్), ఒక్కొక్క దాని ఖరీదు రు. 260/-. 400
నాలుగవ బహుమతులు: ఆల్‌వరల్డ్ 3 బ్యాండ్ (ట్రాన్సిస్టర్స్), ఒక్కొక్కటి ఖరీదు రు. 180.

పైన చూపబడిన గళ్ళలో అడ్డంగా నిలువుగా లేక అటుమూలలా యెట్లు కూడినా మొత్తం (24) ఇరవైనాలుగు వచ్చునట్లు భర్తీ చేయవలెను. ఒక అంకెను ఒకమారుమాత్రం వాడవలెను.

ఎంట్రీ ఫీజు: ఎంట్రీ ఫీజు లేదు. ఇది బుద్ధిచాతుర్యపు పోటీ మాత్రమే.

ఎంట్రీలు పోస్టు చేయుటకు ఆఖరుతేదీ 10—8—72. ఫలితములు తేదీ 12—8—72

సహాయముకొరకు 18 మొత్తము గల నమూనా.

| | | |
|---|---|---|
| 4 | 11 | 3 |
| 5 | 6 | 7 |
| 9 | 1 | 8 |

నిబంధనలు: (1) ఎంట్రీలను పంపుటకు కాగితము ఉపయోగించండి. (2) సవరణలు, దిద్దుబాట్లు గలవి అంగీకరించబడవు. (3) ప్రవేశాలర్జీ తిరస్కరించుట, తప్పుబద్ధవైనది. ఈ పోటీ విషయములో యెవరి యొక్క మధ్యవర్తిత్వము అంగీకరించబడదు. (4) ఎంట్రీల యొక్క సక్రమము ఆఫీసియల్ సొల్యూషన్‌తో సరిపోల్చి నిర్ణయించబడును. (5) మొదటి బహుమతి మా ఆఫీసియల్ సొల్యూషన్‌తో సక్రమంగా ఉన్నట్లు కనుగొనబడినవానికి యివ్వబడును. (6) రెండవ బహుమతి పైన అట్టిదిగా వచ్చిన వారిలో సమానముగా నున్నవానికి ఇవ్వబడును. (7) మూడవ బహుమతి మా ఆఫీసియల్ సొల్యూషన్ నే సరిగాగాని యే అంకెనైనా సమానముగానున్నవారికి యివ్వబడును. (8) నాలుగవ బహుమతి ఈ ప్రదేశం అన్నింటిలో ప్రవేశము పొందినట్టి తెలుపు పోటీదార్లకు యివ్వబడును. (9) గెలుపొందినవారు, పందెం బహుమతులను పొందుటకు పోస్టేజ్ ప్యాకింగు, డెలివరీ ఫీజు వగైరాలను చెల్లించవలెను. (10) 3 మరియు 4వ బహుమతులు పొందినవారు పైన తెలుపబడిన ఖర్చులతో కూడా ట్రాన్సిస్టరు ఖరీదులో సగము చెల్లించవలెను. మరియు మా నిబంధనలకు లోబడి యుండవలెను. (11) ఫలితములు తెలుసుకొనగోరువారు 45 పైసల స్టాంపులు పంపవలెను. (12) మీ అడ్రసు ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయండి. (13) ఒక కుటుంబము ఒక యెంట్రీ మాత్రమే పంపవలెను. (14) ఇటువంటి లేక నిబంధనల కాపీని భవిష్యత్తులో ఉపయోగములకు ఉంచుకోండి.

General Manager,

GERMAN AGENCIES (Contest)

GANDHI NAGAR, DELHI—31